

7 లో..

# వరంగల్ పార్లమెంటుకు సీపీఐ సై..

- అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ బీఆర్ లెనిన్
- బరిలో నిలిపేందుకు యత్నాలు
- కామ్రేడ్ భగవాన్ దాస్ సేవలకు గుర్తింపు
- ఇండియా కూటమిలోనూ ప్రస్తావన
- దక్కించుకునేందుకు కామ్రేడ్ల పట్టు

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 203 మంగళవారం | 13 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



# రెచ్చిపోతున్న కి'లేడీ'లు

## రుణాల పేరిట మోసం

- నమ్మించి సొమ్ము చేసుకుంటున్న వైనం
- సపోర్టుగా నిలుస్తున్న పోలీస్, పొలిటికల్
- కుమిలిపోతున్న బాధితులు

గ్రేటర్ వరంగల్ పరిధిలో లేడీ కిలాడీలు రెచ్చిపోతున్నారు. అధిక వడ్డీలు వసూలు చేస్తూ నయా దందాకు తెరలేపారు. ప్రైవేట్ చిట్టీలు, వడ్డీల పేరుతో అందిన కాడికి దండుకుంటున్నారు. ఇచ్చింది రవ్వంత.. పుచ్చుకునేది కొండంత అన్నట్లుగా చీటింగ్ చేస్తున్నారు. చెక్కులు, ప్రామిసరీ నోట్ లపై ఎలాంటి రాతలు లేకుండానే సంతకాలు తీసుకొని నిండా ముంచుతున్నారు. అమాయక మహిళలను తమ పెట్టుబడులుగా మార్చుకొని కోట్లకు పడగలెత్తుతున్నారు. లేడీ కిలాడీలకు పోలీసులు, పొలిటికల్ నాయకుల అండ మెండుగా ఉండడంతో వారు ఆడింది ఆట..పాడింది పాటగా మారుతోంది. వీరి బారిన పడి మోసపోయిన మహిళలు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కినా అక్కడ కూడా న్యాయం జరగడంలేదని మదన పడుతున్నారు. ఈ విషయాన్ని ఎవరితో చెప్పుకోవాలో తెలియక కుమిలిపోతున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



8లో..



## అన్ని పాపాలకు కారణం కేసీఆరే

- నీళ్లు నింపితే మొత్తం కూలిపోతుంది
- మేడిపండయిన మేడిగడ్డ
- సాగునీటిపై మీ వైఖరి చెప్పండి
- కాళేశ్వరంలోపాలను ప్రజల ముందుంచేందుకే మేడి గడ్డ పర్యటన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




2లో

ప్రమాద స్థలాలను గుర్తించండి..

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

హోటల్ హరితలో అధికారులతో సమీక్ష సమావేశం

# రెచ్చిపోతున్న కి'లేడీ'లు



**రుణాల పేరిట మోసం**

**నమ్మించి సొమ్ము చేసుకుంటున్న వైనం**

**సపోర్టుగా నిలుస్తున్న పోలీస్, పొలిటికల్**

**కుమిలిపోతున్న బాధితులు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగరంలో లేడీ కిలాడీలు రెచ్చిపోతున్నారు. వ్యక్తిగత రుణాలు, చిట్టీల పేరుతో చీటింగ్ చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, పోలీసుల అండతో అందిన కాడికి దండుకుంటున్నారు. పిల్లల చదువులు, వివాహాలు, స్థలం, ఇల్లు కొనుగోలు, తదితర అవసరాలకు ఉపయోగ పడుతుందని అప్పు తీసుకుంటే అధిక వడ్డీలు వసూలు చేస్తూ ఆయా కుటుంబాలను పీల్చి పిప్పి చేస్తున్నారు. అవసరానికి అప్పు తీసుకున్న వారికి వడ్డీ మీద వడ్డీ వేస్తూ చుక్కలు చూపిస్తున్నారు. అప్పు తీసుకున్న సమయంలో ఖాళీ ప్రామిసరీ నోట్, చెక్కులపై సంతకాలు తీసుకొని తర్వాత ఇష్టాతి రీతిగా అందిన కాడికి దండుకుంటున్నారు. క్రమం తప్పకుండా చెల్లించినప్పటికీ బెదిరింపులు తప్పడంలేదంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో లక్షకు రూ.30 వేలనుంచి రూ.40వేల వరకు వసూలు చేయడంపై లబోదిబోమంటున్నారు. ఇదేంటని ఎవరైనా నిలదీస్తే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఆగమాగం చేస్తున్నారు. దీంతో అధిక వడ్డీలు చెల్లించలేక అనేక కుటుంబాలు తమలో తామే కుమిలిపోతున్నారు. అవసరాలకు తీసుకున్న అప్పులు అధిక వడ్డీలతో ఆత్మహత్యలవరకు పోతున్నాయి.

### ఫుల్ సపోర్ట్..

మహిళా కిలేడీలు చేస్తున్న అధిక వడ్డీ దందాలపై బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా స్పందించేవారే కరువయ్యారన్న ఆరోపణలున్నాయి. సూక్ష్మరుణాలు, అధిక వడ్డీల దందా విషయం వారికి తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదంటున్నారు. పోలీసులు, పొలిటికల్ నాయకులు సైతం కిలేడీలకే వంత పాడడంతో బాధితులకు న్యాయం ఎండమావిలా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరం కోసం ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్ లపై పెట్టిన సంతకాలను చూపిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిత్యం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ ముప్పుతిప్పలు పెడుతున్నారు. పోలీసుల అండతో కేసులు కాకుండా జాగ్రత్త పడుతున్నారు.

### మహిళే శత్రువు..

మహిళకు మహిళే శత్రువన్నట్లుగా వారినే తమ వ్యాపారానికి సమిదలుగా వాడుకుంటున్నారు. అమాయక మహిళకు అడిగినంత అప్పులు ఇస్తూ వారిని ఇరుకున పెడుతున్నారు. చక్రవడ్డీలు వసూలు చేస్తూ కోట్లకు పడగెత్తుతున్నారు. అప్పు తీసుకున్న వారు మాత్రం సర్వం కోల్పోయి బికారులుగా మారుతున్నారు. ప్రైవేట్ చిట్టీలు, వడ్డీల పేరుతో మహిళలను వేదింపులకు గురి చేస్తున్నా స్పందించేవారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రాదేయపడుతున్నారు. లేకుంటే మహిళలకు ఆత్మహత్యలే దిక్కంటున్నారు.

## ప్రమాద స్థలాలను గుర్తించండి..

# హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**

**హొటల్ హరితలో అధికారులతో సమీక్ష సమావేశం**

**వరంగల్ వాయిస్, ములుగు :** మేడారం జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ తో కలిసి మేడారం హరిత హొటల్ లో అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాద స్థలాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్టాళ్ళ వద్ద డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, ఫ్లడ్ లైట్లు, తాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు. క్షౌరశాలలో క్షురకులు భక్తుల నుంచి అధిక మొత్తం వసూలు చేయకుండా ఒకే మొత్తంను నిర్ణయించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడొద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా వన దేవతలను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ మేడారం జాతరలో జంపన్న వాగు



, చిలకల గుట్ట, అమ్మవార్ల గద్దెల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు.

జాతర విధులు నిర్వర్తించే సిబ్బంది ఎవరికి కేటాయించిన స్థానాల్లో మారు మాత్రమే విధులు నిర్వహించేలా సెక్టోరల్, జోనల్ అధికారులు చూడాలన్నారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గిరిజన సంప్రదాయాలకు భంగం కలగకుండా జాతర నిర్వహించడానికి ప్రతి ఒక్క అధికారి సహకరించాలన్నారు. ఈ జాతరలో సంబంధిత శాఖల ప్రోటోకాల్ అధికారులను ఏర్పాటు చేసే విధంగా చూడాలని జిల్లా ఎస్పీని కోరారు. జాతర పరిసర గ్రామాలలోని మూగజీవాలకు ఎలాంటి హాని కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డీ, దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై దర్యాప్తుకు సీబీఐ సిద్ధంగా ఉంది

**అయినా కాంగ్రెస్ ముందుకు రావడం లేదు**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కాళేశ్వరంపై దర్యాప్తు చేయడానికి సీబీఐ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం లేఖ రాసిందన్నారు. అక్రమాలు, అవినీతికి పాల్పనని గత సీఎం కేసీఆర్ సీబీఐ దర్యాప్తుకు ముందుకు రాలేదు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ దర్యాప్తును ఎందుకు కోరడం లేదో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. హనుమకొండ హంటర్ రోడ్ లోని విష్ణుప్రియ గార్డెన్స్ ఎదురుగా నిర్మించిన బీజేపీ వరంగల్ పార్లమెంట్ కార్యాలయాన్ని కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్యామ్‌కు సంబంధించిన నాణ్యత, ప్లానింగ్, డిజైనింగ్, ఎగ్జిక్యూషన్ అక్రమాలను బయటపెట్టడానికి విజిలెన్స్ కు సామర్థ్యం ఉండదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మేము వివరాలు కోరితే.. మాదగ్గర వివరాలు లేవు అని కొన్నే ఇచ్చింది. డ్యామ్ సేఫ్టీ అథారిటీ దేశవ్యాప్తంగా ప్రాజెక్టుల రక్షణ చూస్తుంది. గత సంవత్సరం అక్టోబర్ 21 మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని వార్తలు రాగానే.. వెంటనే అక్టోబర్ 22న నేను కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తరం రాశాను. అక్టోబర్ 24, 25న ఆ రెండు రోజులు డ్యామ్ సేఫ్టీ అథారిటీ రాష్ట్ర అధికారులను వివరాలు అడిగింది. గతేడాది నవంబర్ 1న డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఒక ప్రాథమిక నివేదిక తయారు చేసి రాష్ట్రానికి పంపింది. ప్రాజెక్ట సర్వే, ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, ఆపరేషన్, నిర్వహణ అన్నీ లోపభూయిష్ఠంగా ఉన్నాయని వెల్లడించింది. ప్రమాదకర పరిస్థితిలో డ్యామ్ ఉన్నదని, నీటిని ఖాళీ చేయాలని డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచించింది.

### మండపం పనుల పరిశీలన..

వేయి స్తంబాల గుడి మండపం పనులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. హనుమకొండలోని కాకతీయుల కాలం నాటి శ్రీ రుద్రేశ్వర స్వామివారి వేయిస్తంభాల గుడి కల్యాణ మండపం పనులు పూర్తయ్యాయని, కొన్ని స్తంభాలను కొత్తగా నిర్మించడం జరిగిందన్నారు. సమ్మక్క-సారక్క జాతరలో ట్రైబల్ కు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు.

# అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలి

**మెడికల్ కౌన్సిల్ బిల్డింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ అజిత్ మొహమ్మద్**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ బిల్డింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన సంరక్ష హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అజిత్ మహమ్మద్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. వరంగల్ నగరంలోని సంరక్ష హాస్పిటల్ లో మంగళవారం మధ్యాహ్నం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దొడ్డా రమేశ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిడ్డి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అజిత్ మహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో స్టేట్ ఐఎంఏతో సంప్రదించి ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. అందరి సహకారంతో టీఎస్ ఎంసీ బిల్డింగ్ నిర్మాణ పనులను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో చేపట్టి పూర్తి చేస్తామన్నారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్లు పోలా నటరాజ్, బందెల మోహన్ రావు, కస్తూరి ప్రమీల, లక్ష్మిదీపక్, శ్రవణ్ కుమార్, రవి కుమార్, శ్రీనివాస్, హరీష్, మేఘన, శ్రావ్య రెడ్డి, పోలా మహేష్, సురేష్, అభినయ్, విద్యాధరి, క్రిష్ణ, సుమంత్, అజీమ్ పాల్గొన్నారు.

## దేవరుప్పుల ఎస్సైగా చెన్నకేశవులు




**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల సీపీ అంబర్ కిషోర్ ఝా సబ్ ఇన్ స్పెక్టర్ లను బదిలీ చేయడంతో దేవరుప్పుల నూతన ఎస్సైగా చెన్నకేశవులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్సై శ్రవణ్ కుమార్ వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై చెన్నకేశవులు మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. ఇంతకు ముందు ఎస్సై చెన్నకేశవులు హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో పనిచేసి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై చెన్నకేశవులుకు సిబ్బంది, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదవరెడ్డి



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** నెల్లికుదురు మండలం వస్రం తండాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు రవి అన్నయ్య గుగులోతు కిషన్ –సరోజ కుమార్తె అనిత వివాహ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంటమాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, వర్కింగ్ అధ్యక్షుడు కుమ్మరి కుంట్ల మౌనేందర్, కిసాన్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

## విటమిన్-ఏ చుక్కల మందు పంపిణీ



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలం కేంద్రంలోని నాల్గో అంగన్వాడీ కేంద్రంలో పది నెలల పిల్లల నుంచి ఐదు సంవత్సరాల పిల్లల వరకు విటమిన్ ఏ మందుని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రజిత మాట్లాడుతూ చిన్నపిల్లల్లో విటమిన్ లోపాలను సరిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని కచ్చితంగా 10నెలల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ ఈ మందును తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ఈ నెల 12 నుంచి 20వరకు ఉంటుందని, గ్రామంలోని చిన్న పిల్లలు దీనిని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని తల్లిదండ్రులను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సుభ్రద, ఆయా జి.శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం నమోదు అవగాహన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 36వ డివిజన్ పుప్పాల గుట్టలోని శ్రీ ముత్యాలమ్మ ఆలయం ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల కరెంటు ఫ్రీ వరకు నమోదు చేసుకునే ప్రక్రియను సుస్మిత గార్డెన్ యజమాని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎల్ శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, అధికారులు ఉన్నారు.

# నది జలాల హక్కుల సాధనకు ఉద్యమిస్తాం



### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కృష్ణానది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభ నేపథ్యంలో మంగళవారం హనుమకొండ బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మీడియాతో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ (కేఆర్ఎంబీ) కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే నాటి తెలంగాణ ఉద్యమం జరిగిందని, నేడు మళ్లీ నీటి కోసం ఉద్యమిస్తామని, పోరాడుతామని అన్నారు. ప్రాజెక్టులు కట్టి తెలంగాణను సస్యశ్యామలం చేసింది కెసిఆర్ అని అన్నారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం నీటి హక్కులను కేంద్రానికి వదిలిపెట్టడం తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయడం అవుతుందని ఆరోపించారు. మెరుగైన పాలన అందించడం అంటే ప్రజలకు మంచి చేయాలి తప్ప అన్యాయం చేయకూడదని అన్నారు. మార్పు చేస్తామంటూ వచ్చిన కాంగ్రెస్ పేర్లు మార్చడం, చిహ్నాలు మార్చడం తప్ప పాలనలో వైవిధ్యం ఏం లేదని ఏద్దేవా చేశారు. కాకతీయ కళా తోరణం రాచరికానికి కాదు సుపరిపాలనకు సూచిక అని అన్నారు. కుడా మాజీ చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజు యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు నయీముద్దీన్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అక్రమ అరెస్టులు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజ్ పర్యటన సందర్భంగా విద్యార్థి నాయకులు, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ, డీవైఎఫ్ఐ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ మంద సురేష్, ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆకుతోట భాను ప్రసాద్ లను శాయంపేట పోలీసులు ఉదయం నాలుగు గంటలకే అరెస్టు చేసి తమ కస్టడిలో ఉంచుకోవడం దారుణమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల కాలం లోనే విద్యార్థి నాయకులకు భయపడి అరెస్టు చేయడం సిగ్గుచేటని, ఇంతటి దుర్మార్గమైన చర్య ఎక్కడ కూడా లేదన్నారు. రెండు నెలల కాలంలోనే విద్యార్థులకు భయపడితే రాబోయే ఐదేళ్లు రాష్ట్రాన్ని ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. ప్రతిపక్ష విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి రెచ్చగొట్టే ప్రయత్నాలు ఆపకపోతే అతి త్వరలోనే నీ పాలన విద్యార్థుల చేతుల్లోనే అంతమవుతుందని, రాబోయే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా అక్రమ అరెస్టులను నిలిపివేసి ప్రజా పాలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ భాను ప్రసాద్ ఉన్నారు.

## భాషా పండితులకు వేతన సవరణ చేయాలి




**వరంగల్ వాయిస్, కాటారం :** తెలంగాణలోని తెలుగు భాషా పండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరుతూ రాష్ట్ర వేతన సవరణ కమిటీ (పీఆర్సీ) చైర్మన్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం భాషా పండితులు ఆలోత్ ప్రతాప్ బృందం వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్నటువంటి తెలుగు, హిందీ, ఉర్దూ, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రమ దోపిడీకి గురవుతూ, వెట్టి చాకిరి చేస్తూ మూడు దశాబ్దాలుగా సమాన పనికి సమాన హోదా, సమాన పనికి సమాన వేతనం అంటూ పోరాటం చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో భాషా పండితులు అందరూ స్కూల్ అసిస్టెంట్ లేనని ప్రపంచ తెలుగు మహాసభలు సందర్భంగా హామీ ఇచ్చి, అమలు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని కోర్టు చిక్కుల వల్ల భాషా పండితులు ఇప్పటికీ పదోన్నతులను పొందలేకపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలోని భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల చిరకాల స్వప్నం పదోన్నతి కల్పించాలని, సుమారు 20సంవత్సరాలు ఒకే కేడర్ లో పనిచేస్తున్న కూడా భాషా పండితులు. పదోన్నతికి నోచుకోలేకపోతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా పండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం భాషా పండితులు ఆలోత్ ప్రతాప్ బృందం కోరింది.

# చర్లపల్లి సర్పంచ్ సేవలు చిరస్మరణీయం

### ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి గ్రామం సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి సేవలు చిరస్మరణీయమని చర్లపెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ అన్నారు. సర్పంచుల ఐదు సంవత్సరాల పదవీకాలం గత నెలతో ముగిసిన సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్స్ సంయుక్తంగా కలిసి ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డికి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి సన్మాన పత్రాన్ని బహుకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ సర్పంచిగా తన పదవీ కాలంలో గ్రామ అభివృద్ధితో పాటు, పాఠశాల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేసి మన ఊరు మన బడిని త్వరితగిన పూర్తి చేసిన సర్పంచ్ సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా కొనియాడారు. పదవులు వ్యక్తికి వన్నెతెస్తే ఆ పదవికే వెన్నెతెచ్చిన వ్యక్తి చాడ తిరుపతిరెడ్డి అని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి కోరారు. జిల్లాలోనే చర్లపల్లి అంగన్వాడీ సెంటర్ ను సుందరంగా తీర్చిదిద్దిన ఘనత సర్పంచ్ దేనని అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీ , సంధ్య, సరిత, మంజుల అన్నారు. సర్పంచ్ లకు చాడ తిరుపతిరెడ్డి రోల్ మాడల్ అని పంచాయతీ కార్యదర్శి శ్వేత, విద్యా వాలంటీర్ పర్శవేని జ్యోతి, ఐఆర్పి రమేష్ చెప్పారు. సన్మాన గ్రహీత మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, పాఠశాల విద్యాభివృద్ధికి, విద్యార్థులకు పదవి ఉన్నా లేకున్నా నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఆయాలు సుశీల, అరుణ, సరోజన పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేకి ప్రధాని నరేంద్ర మోడీ

## వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** దేశ రాజధాని ఢిల్లీలో రైతుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న దేశ ప్రధాని మోడీ తన రైతు వ్యతిరేకి స్వభావాన్ని బయట పెట్టుకున్నాడని సీపీఐ రాష్ట్ర నాయకుడు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సీపీఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు ఆరోపించారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరులో భారీ ర్యాలీ నిర్వహించి, ఆర్టీసీ బస్టాండ్ వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంచంపల్లి వీరన్న అధ్యక్షత వహించగా విశ్వేశ్వరరావు, రవి, అశోక్, సాయిలు మాట్లాడుతూ గత రైతు ఉద్యమ సమయంలో దేశ ప్రధాని రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నిరసనగా ఢిల్లీకి తరలివస్తున్న రైతులను అడ్డుకోవడం సరికాదన్నారు. రోడ్డు మీద గుంతలు తవ్వటం, ఇనుప కంచెలు వేయటం, సిమెంటు నిర్మాణాలు చేపట్టడం దేశ రాజధాని సరిహద్దులు నేడు శత్రు దేశ సరిహద్దుల వలె మార్చారని వారు ఆరోపించారు. రైతు నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ని భర్తరఫ్ చేయాలని, మంత్రి కొడుకును అరెస్టు చేయాలని తదితర డిమాండ్లపై సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాన్ని మద్దతుగా మంగళవారం తొర్రూరులో




రైతు ర్యాలీ నిర్వహించడం జరిగింది. మోడీ సర్కార్ రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉత్తరాది రాష్ట్రాల రైతులకు కల్పిస్తున్న అవరోధాలను ఆటంకాలను వెంటనే ఉపసంహరించుకోకపోతే ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చి గతంలో మాదిరిగా దేశమంతా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ముందుగా ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి ర్యాలీగా బయలుదేరిన రైతులు కూరగాయల మార్కెట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు అక్కడి నుండి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓమ భిక్షపతి, ఎండీ యాకూబ్, ఊడుగుల రాములు, ఉడుగుల లింగయ్య, సోమిరెడ్డి, సగ్గం యాకయ్య, చిర్ర యాకయ్య, గణపురం లక్ష్మణ్, దర్గయ్య, సాయి మల్లు, గజ్జి యాకయ్య, వెంకటేశ్వర్లు, తొట్టె హరీష్, మంగళపల్లి మల్లయ్య, ఎల్లయ్య, యాదగిరి, గద్దల వెంకటయ్య, యాకూబ్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 16న జరుగు దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని వరంగల్ గుడ్ సెట్ హమాలి కార్మికులు సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను దూకుడుగా అమలుపరుస్తుంది. ప్రజల సంపదను రైల్వేలతో సహా ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తుందన్నారు. ప్రజలకు తగిన ఆదాయాలు ఉపాధి ఆరోగ్య భద్రత ఏవీ కల్పించకుండా బీజేపీ ప్రభుత్వం అమలుపరుస్తున్న కార్పొరేట్ మతతత్వ విధానాలను అడ్డుకోవడానికి ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ ను నిర్వహించాలని జాయింట్ ఫ్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఉద్యోగ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో రైల్వే కాంట్రాక్టు కార్మికులు గుడ్ షర్టు హమాలి కార్మికులు తమ హక్కుల కోసం ఈ సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నటువంటి పరిస్థితి బీజేపీ పాలనలో ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనాలు కాంట్రాక్టు కార్మికులకు క్రమబద్ధీకరించడం కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో సమ్మె చేస్తున్నామన్నారు. కార్మికుల బాధను పట్టించుకోకుండా మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలను బ్యాంకులో రుణమాఫీ పేరుతో దోచిపెడుతున్న పరిస్థితి ఉందని, అందుకే కార్మికుల హక్కులను కాపాడడం కోసం కనీస వేతనాలు అమలు చేయడం కోసం పెద్ద ఎత్తున 16న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గూడ్ సెట్ మేస్త్రి యూసుఫ్, నారాయణ, రమేష్, రాజు, వెంకట్, రాఘవరెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమ్మెను జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వర్ధన్నపేట ఎఫ్‌సీఐ గోదాంలో కార్మికులచే సంయుక్త మోర్చా కిసాన్ మోర్చా నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ కేఎం నాయకులు రాచర్ల బాలరాజు చిర్ర సూరి, తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరెల్లి రవిలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కార్పొరేట్ల పరం చేసిందని, ఈ పది సంవత్సరాల కాలంలో ఈ సంస్థల 100 శాతం వాటాలను తెగ నమ్మిందని, ఎన్‌ఏపీ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నదని, ఉద్యోగుల కష్టార్జితమైన పీఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నదని వారు విమర్శించారు. మోడీ ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరుగు బంద్, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మైదంపాని ఆరోగ్యం, జలగం సునీల్, భుజంగం, భిక్షపతి, రామకృష్ణ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరుగు దేశ వ్యాప్త బంద్, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం నగరంలోని గవి చర్ల క్రాస్ జంక్షన్ సెంటర్లో బ్రిక్స్ అండ్ ట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్మిక నాయకులు బన్న నర్సింగం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలలుగా పోరాటం చేసిన ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి చట్టాలను ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. అలాగే, జాతీయ రైతాంగ ఉద్యమ నాయకులు ప్రభుత్వానికి ఇచ్చిన డిమాండ్లను అమలు చేస్తామని కూడా ప్రకటించి ఇంతవరకు వాటి ఉసేత్తకుండా ఉందని విమర్శించారు. మోడీ ప్రభుత్వ ఈ విధానం వ్యతిరేకిస్తూ ఈ నెల 16న జరిగే బంద్, సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ నగర ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేందర్, నాయకులు సాంబయ్య, యూనియన్ నాయకులు చంద్రయ్య, బాబు, ఐలయ్య, మల్లేష్, తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకొని వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొదల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వాటి నుంచి ప్రజల దృష్టి మరల్చడం కోసం ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి మత విద్వేషాలు రెచ్చగొట్టి మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. తద్వారా తిరిగి మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తుందని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26 నుంచి ఫిబ్రవరి 16 వరకు వివిధ రూపాల్లో కేంద్రంలో 10సంవత్సరాల అధికారంలో ఉన్న బీజేపీ దేశ ప్రజానిక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఎండగడతామని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి తద్వారా దేశ రాజ్యాంగాన్ని, లౌకిక వాదాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రజా సంఘాల నాయకులు భూక్య హరికిషన్, ముల్కపల్లి క్రిష్ణ, బండమిది నాగరాజు, ఎండీ యాకూబ్, గాదె రాజు, సికిందర్, సుధాకర్, సురేష్, వేణు, రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డీఎంహెచ్‌ఓకు సమ్మె నోటీస్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపపేట :** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని 16న హైదరాబాద్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నా విజయవంతం చేయాలని ఎన్ హెచ్‌ఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. మంగళవారం వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎన్ గోపాల్ రావుకు సమ్మె నోటీస్ అందజేశారు. ఉద్యోగులకు డిసెంబర్, జనవరి రెండు నెలల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ మేకల మంజుల , ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక, ఏఎన్‌ఎంలు సంధ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌ను కలిసిన టీఎన్జీఓస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో నూతన డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.రవీందర్ నాయక్ ను హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మార్గదర్శకత్వంలో ఆరోగ్య తెలంగాణ కోసం కృషి చేస్తామన్నారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ యూనిట్ అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి హరి, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, రామునాయక్, లక్ష్మీ ప్రసాద్, రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో సీఎం బృందానిక స్వాగతం

**వరంగల్ వాయిస్, పరకాల :** గతంలో కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఆ ప్రాజెక్టును పరిశీలించేందుకు వెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలందరికీ పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి నినాదాలు ఇవ్వడం జరిగిందని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్ తెలిపారు. కౌన్సిలర్ పంచగిరి జయమ్మ , కొలువురు నాగేశ్వరరావు, ఎక్స్ ఎంపీపీ ఉంటే రామ్మూర్తి , కౌశెట్టి సునీల్, ఎండీ రంజాన్ అలీ, ఒంటరి శ్రావణ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పబ్బ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్కం శంకర్, మెరుగు శ్రీశైలం, బొచ్చు గట్టయ్య, చందుపట్ల రాఘవరెడ్డి, బొచ్చు సల్మాన్, పశువుల విజయ, దాట్ల కోమల, మడికొండ లలిత, పీర్ల చిన్ని, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎకు బొబ్బిలి, బుచ్చు శ్రీధర్ ఉన్నారు.

## మోడల్ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, ములుగు :** మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోడల్ అంగన్ వాడి కేంద్రాన్ని, పుట్ట మల్లన్న గుడి దగ్గర బోరు మోటార్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్ఠికాహారం అందించడంతో పాటు మన మొదటి అక్షరాభ్యాసం ఇక్కడి నుంచే మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీతక్క అన్నారు. త్వరలోనే పలు రోడ్డు పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారభించుకుందామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీజ, ఐసీడీఎస్ అధికారి అంగన్వాడీ టీచర్ తో పాటు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ గావ్ చలో.. బస్తీ చలో



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారతీయ జనతా పార్టీ రాష్ట పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా రఘునాథ్ పల్లి మండలంలోని అశ్వారావుపల్లి గ్రామంలో ప్రోగ్రాం ప్రవాసిగా బీజేపీ రాష్ట్ర నాయకుడు కల్వగురి ప్రభాకర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న కేంద్ర ప్రభుత్వ పతకాలను, గ్రామ స్థాయి బూత్ స్థాయిలోని ప్రతి గడపగడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పతకాలను గురించి వివరించారు. అందులో ఉజ్వల యోజన ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, విశ్వకర్మ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజనాలతో బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ 400ఎంపీ సీట్లు సాధించి మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. నారి శక్తి మణులకు 33శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. బీజేపీ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దైతల రంజిత్ గౌడ్, బూత్ అధ్యక్షుడు గుర్రం జంప్పి, సొక్కల వెంకటేష్, ముప్పిడి రాజు, రవి పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డికి సన్మానం



**వరంగల్ వాయిస్, రేగొండ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఏడు నూతల నిశీధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఉమ్మడి మండల బీజేపీ నాయకులు దాసరి అనిల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏఎన్ రెడ్డిని శాలువాతో సన్మానించి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దాసరి అనిల్ నూతన గోరి కొత్తపల్లి మండలానికి అధ్యక్షుడిగా నియమించాలని హృదయ పూర్వకంగా కోరగా జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు అనిల్ తెలిపారు. ఏఎన్ రెడ్డిని కలిసిన వారిలో అనిల్ తో పాటు, నాయకులు పల్లెబోయిన రాజు, పప్పుల యువరాజు, నెల్లి వేణు తదితరులు ఘనంగా సన్మానించారు.

## సిద్ధార్థలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించడం జరిగింది. డీఈఓగా గుగులోతు చిత్రజ, ఎంఈఓగా బానోతు సుమన్, పాఠశాల చైర్మన్గా గొడుగు స్నేహిత, ప్రిన్సిపాల్గా కుండె అఖిల్, వైస్‌ప్రిన్సిపల్గా జాటోతు అంజలి,ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యాబోధన అందించిన తీరు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిద్ధార్థ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదువుల్లో రాణించాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించి అభినందించారు. ఉపాధ్యాయులు జక్కుల జగదీశ్వర్, వేణు, మేడి రమేష్, కొండపర్తి కృష్ణమోహన్, దామెర గణేష్ , వైనాల రాజు, పొన్నం రమేష్, వేమ కిషన్, ఆరె రాజు, వీరాచారి, నవీన్, బాలరాజు, వెంకటేశ్వర్లు, కుమార్, శ్రీనివాస్, కోటేశ్వర్, చేరాలు, సృజన, కవిత, పద్మ, రోజా, స్వప్న, దివ్యజ్యోతి, స్రవంతి, రోజా రాణి, శైలజ, సునీత, సంధ్య, మౌనిక, రజిత, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా జాతరకు నాగులమ్మ దేవాలయం ముస్తాబు

**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని కొయ్యూరు సమీపంలో గల నాగులమ్మ దేవాలయం మహా జాతరకు ముస్తాబు అయింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వారం రోజుల ముందు జరిగే నాగులమ్మ జాతరకు భూపాల పల్లి, పెద్దపల్లి జిల్లాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు నాగులమ్మని దర్శించుకోనున్నారు. మేడారం వెళ్లే భక్తులు ముందుగా నాగులమ్మను దర్శించుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. దీంతో బుధ, గురు వారాల్లో జరిగే నాగులమ్మ మహా జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జాతర పోస్టర్ ఆవిష్కరించారు.



## ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** లయన్స్ క్లబ్ వరంగల్ స్పోర్ట్స్, బీఎల్ఎన్ కేర్ మల్టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మౌలాలి ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రూ.20వేల మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ బీవీఎన్ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ లక్ష్మీ నరసయ్య పాల్గొని పిల్లలు వ్యక్తిగతంగా ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. మరొక విశిష్ట అతిథి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ వంగరి వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా ఈ పాఠశాలకు సేవ చేయడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, మనోహర్ రెడ్డి, శ్రీధర్, ఆచార్యులు నరేందర్, వాసుదేవ్, ఉమా తదితర విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రంలో మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా పాస్టర్.సీహెచ్ చందు ప్రసాద్, కార్యదర్శిగా పాస్టర్ మరుపట్ల అబ్రహం, ఉపాధ్యక్షుడిగా పాస్టర్ ఎన్.కిష్టఫర్, సహాయక కార్యదర్శిగా ఈ. పరంజ్యోతి, కోశాధికారిగా పాస్టర్. ఎ కార్తీక్, సహాయక కోశాధికారిగా బి.అభిషేక్, ముఖ్య సలహాదారులుగా రెవ.జన్ను రవి బాబు, కమిటీ సభ్యులుగా పాస్టర్ రంజిత్, పాస్టర్ దినేష్, పాస్టర్ జాషువా, పాస్టర్ జీవరత్నం, పాస్టర్ బి రవీందర్ ఎన్నుకోబడ్డారు. అనంతరం కార్యదర్శి మరుపట్ల అబ్రహం మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ దైవ సేవకుల క్షేమ అభివృద్ధికి కృషి చేస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 40వ డివిజన్‌లోని పారిశుధ్య కార్మికులు ప్రజలతో సన్నిహితంగా మెదలి పారిశుద్ధ పనులు చేపట్టి డివిజన్‌కు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేయాలని కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. మంగళవారం డివిజన్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించారు. పనులు చేపట్టని పారిశుధ్య కార్మికులపై, ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైరాజర్ అయిన వారిపై తగినచర్యలు తీసుకోవడానికి మున్సిపల్ అధికారులు నిర్ణయం తీసుకున్నారనితెలిపారు. మీకు కేటాయించిన ప్రాంతాలలో రోడ్లను, మురుగుకాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. మురుగు కాలువలలో తీసిన చెత్త చెదారాన్ని ట్రాక్టర్ సిబ్బంది ఎత్తి ట్రాక్టర్ ద్వారా తీసుకుపోవాలని సూచించారు. జవాన్లు ప్రశాంత్, సతీష్‌లు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**వరంగల్ వాయిస్, రేగొండ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలతో కలిసి మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శన సందర్భంగా మంగళవారం ఉమ్మడి రేగొండ, గోరికొత్తపల్లి మండలాల పార్టీ నాయకులు, జిల్లా నాయకుల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణం కుంగడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సహచరులతో రోడ్డు మార్గాన ప్రయాణించే మండలంలో ఇరువైపులా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు స్వాగతం పలుకుతూ నాయకులు భారీ కటౌట్లు, ఫ్లెక్సీలను పెద్దసంఖ్యలో ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బస్సులో నుంచి చిరునవ్వుతో పార్టీ నాయకులను, కార్యకర్తలను చూసి అభివాదం చేస్తూ హుషారు నింపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పున్నం లక్ష్మి రవి, ఉమ్మడి మండలాల అధ్యక్షుడు ఇప్ప కాయల నరసయ్య, జిల్లా నాయకుడు గూటోజు కిష్టయ్య, తిరుమలగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, భూపాల్ పల్లి జిల్లా ఉపాధ్యక్షుడు వీరేందర్, మండల నాయకులు బోయిని వినోద్ కుమార్, బండారి దేవేందర్, సందెల మధుకర్, కాకరపల్లి ఎంపీటీసీ సూర స్వాతి సుధాకర్, రేగొండ మాజీ ఎంపీటీసీ శంకర్, రేగొండ ఉప సర్పంచ్ గండి తిరుపతి, జగ్గయ్యపేట సర్పంచ్ రాజు, కాంగ్రెస్ నాయకుడు అమ్ముల సదానందం, ఓబీసీ మండల ప్రెసిడెంట్ పొనుగోటి వీరబ్రహ్మం, బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జోరు సుదర్శన్, యూత్ మండల సెక్రెటరీ లక్కర్స్



వినయ్, యూత్ నాయకులు పున్నం ప్రవీణ్, ముదురుకొల్ల తరుణ్ పసుల రాజు, తదితరులు కాంగ్రెస్ ఉమ్మడి మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిర స్వాగతం..



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని రఘునాథపల్లి మండలం కేంద్రంలో కోమల్ల టోల్ ప్లాజా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల బృందం ఎమ్మెల్యేలు చేపట్టిన మేడిగడ్డ సందర్శన కార్యక్రమంలో భాగంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిర, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# నల్గొండ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**వరంగల్ వాయిస్, పరకాల :** కృష్ణా నదిపై శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ, ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి, తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు మద్దతుగా పరకాల నియోజకవర్గంలోని పరకాల, పరకాల మున్సిపాలిటీ, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాలు, గ్రేటర్ వరంగల్ 15,16,17 డివిజన్ల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

# మూగ జీవాల ఆకలిని తీర్చుదాం

## సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆకలితో అలమటిస్తున్న కోతులకు (వానరాలకు) మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆహారాన్ని (అరటి పండ్లు) అందించి దాతృత్వం చాటుకున్నారు. నిత్యం ఆకలితో ఉన్న అన్నార్తులకు, యాచకులకు ఆహారాన్ని అందించే సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మంగళవారం మూగ జీవాలకు అరటి పండ్లు అందించారు. తస్లీమా మంగళవారం ఉదయం ఆఫీసు వెళుతున్న సమయంలో మహబూబాబాద్ సమీపంలో ఆహారం దొరకక ఉన్న మూగ జీవాల వేదనను చూసిన తస్లీమా అరటి పండ్లను తెప్పించి స్వయంగా వానరాలకు అందించారు. మూగ జీవాల ఆకలిని తీర్చడం ఎంతో ఆనందంగా ఉందని తస్లీమా అన్నారు. మనుషులకు ఆకలి వేస్తే అడుగుతారని, కానీ నోరు లేని మూగ జీవాలు అడగలేవని, మనమే అర్థం చేసుకొని వాటికి ఆహారాన్ని అందించాలని తస్లీమా తెలిపారు.ప్రకృతి వైరీత్యాలతో చెట్లు లేక కోతులు, పక్షులు ఆహారం దొరకక విలవిలలాడుతున్నాయని, ఆకలితో అలమటిస్తూ రోడ్లపై తిరుగుతున్న మూగ జీవాల ఆకలిని తీర్చి మానవత్వం చాటుకోవాలని తస్లీమా కోరారు.

# సీపీఐలో చేరిన వివిధ పార్టీల నాయకులు



**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగిన సీపీఐ ములుగు మండల కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐలో వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు సీపీఎం మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మండల కార్యదర్శి ఎండీ అంజాద్ పాష, బోడ రమేష్, కొయ్యడ లక్ష్మి పరం సింగ్, రూప్సింగ్ ,వట్టం సమ్మయ్య, పెండేకట్ల సమ్మయ్య, ఈసం మహేందర్, లక్ష్మీనారాయణ, మడకం లింగమూర్తి, మర్రి స్వామి, నూనావత్ సాంబు, భూక్య రమేష్, భూక్య సారయ్య, మడకం సోను, మాడవి భీమా, గూడూరు బాబు, మట్టెవాడ రాజయ్య, బుడిమె సదయ్య తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు మాట్లాడుతూ వివిధ పార్టీల నుంచి నేడు సీపీఐలో చేరిన నాయకులు, కార్యకర్తలు అందరికీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారందరికీ సీపీఐ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో జరిగే భూపోరాటాలకు, ఇండ్ల పోరాటాలకు, కార్మిక వర్గ పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న వారు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, ములుగు మండల కార్యదర్శి, ముత్యాల రాజు, వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య, ఇంజం కొమురయ్య, గుంజె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 29వ డివిజన్ నుంచి..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత రాష్ట్ర సమితి నల్గొండ బహిరంగ సభకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 29వ డివిజన్ నుంచి ముఖ్య నాయకులు బయలుదేరి వెళ్లారు. డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదన్, సీనియర్ నాయకులు రాచర్ల రాము, శ్రీరాముల సురేష్, తలపెల్లి రమేష్, ఇజ్జగిరి భీమరాజ్, భక్తుల వెంకన్న, గొర్రె కుమార్, మైదం కరుణాకర్ అందరూ కలిసి జిల్లా పార్టీ కార్యాలయం నుంచి మాజీ శాసనసభ్యుడు జిల్లా పార్టీ అధ్యక్షుడు దాస్యం భాస్కర్‌తో నల్గొండ బయలుదేరారు.

# పారిశుధ్య కార్మికులకు సన్మానం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పారిశుద్ధ వారోత్సవాల సందర్భంగా మంగళవారం సంస్థ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు మైదం స్వరూప, కంచర్ల ప్రభావతిలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ తో పాటు శ్యాంసుందర్, రాజేష్, సరళ, రాజేశ్వరరావు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఎంపీఓ హామీతో ట్రాక్టర్ అప్పగింత



**వరంగల్ వాయిస్, మల్హర్ :** తాము పదవిలో ఉన్నప్పుడు గ్రామాభివృద్ధి కోసం లక్షలు ఖర్చు పెట్టి పనులు చేశామని, బిల్లులు చెల్లించాలని సంబంధిత అధికారుల చుట్టూ నెలల తరబడి ప్రదిక్షణలు చేసిన బిల్లులు చేయకపోవడంపై నిరసనగా సోమవారం మండలంలోని చిన్నతూండ్ల మాజీ సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య దంపతులు జీపీ ట్రాక్టర్ స్వాధీనం చేసుకొని, బిల్లులు ఇచ్చేంత వరకు ట్రాక్టర్ ఇవ్వమని ట్రాక్టర్ ను తమ ఇంటివద్దకు తీసుకెళ్లి నిరసన తెలిపారు. ఈ ఘటన పై స్పందించిన మండల ఎంపీఓ విక్రమ్ కుమార్ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అయింది. కాబట్టి, డిజిటల్ సిగ్నిచర్ ను మార్చే ప్రక్రియ పూర్తి కాగానే రెండు, మూడు రోజుల్లో పెండింగ్ బిల్లులు చెల్లించడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో ట్రాక్టర్ ను మాజీ సర్పంచ్ గ్రామ పంచాయతీకి అప్పగించారు.

# జాతర పనులను పరిశీలన



**వరంగల్ వాయిస్, ములుగు :** మేడారం జాతర పనులను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.ఎ.శరత్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించారు. మేడారం అమ్మవార్ల గద్దెల ఆలయ పరిసరాల్లో జాతరకు వచ్చే ముఖ్య అతిథుల కోసం ఏర్పాటు చేసిన కంటైనర్ అతిథి గృహాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని క్యూ లైన్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ జాతరకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున 60 ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి భక్తుల కోసం టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. గత జాతరలో 40ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈసారి మాత్రం మరో 20ఎకరాలను కలుపుకొని 60ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ఆరువేల బస్సులను నడపనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, దేవాదాయశాఖ అధికారి రాజేందర్, స్థానిక ఎమ్మార్వో రవీందర్, ప్రోటోకాల్ అధికారి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# పర్వతగిరి సీఐగా రాజగోపాల్



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వరంగల్ జిల్లా పర్వతగిరి సీఐగా బి.రాజగోపాల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సీఐగా పనిచేసిన రాజగోపాల్ బదిలీపై వచ్చారు.

# వరంగల్ పార్లమెంటుకు సీపీఐ

## అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ బీఆర్ లెనిన్

## బరిలో నిలిపేందుకు యత్నాలు

## కామ్రేడ్ భగవాన్ దాస్ సేవలకు గుర్తింపు


## ఇండియా కూటమిలోనూ ప్రస్తావన

## దక్కించుకునేందుకు కామ్రేడ్ల పట్టు





- గడ్డం కేశవమూర్తి







**ఓరుగల్లులో ఎర్ర జెండాను ఎగరవేసేందుకు సీపీఐ ఉరకలేస్తోంది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ నుంచి తమ అభ్యర్థిని బరిలో నిలిపేందుకు ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. విజయమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఈ విషయంలో తగ్గేదెలే అంటూ తమ వ్యూహాలకు సీపీఐ అగ్ర నాయకులు పదును పెడుతున్నారు. కాంగ్రెస్ తో పొత్తులో భాగంగా వరంగల్ ఎంపీ సీటు తమకే కేటాయించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇండియా కూటమిలోనూ దీనిపై ప్రస్తావన వచ్చినట్లు చెప్పుకొంటున్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ బీఆర్ లెనిన్ పార్టీ అభ్యర్థిగా ఖరారైనట్లు తెలుస్తోంది. దివంగత కార్మిక నాయకుడైన కామ్రేడ్ భగవాన్ దాస్ తనయుడిగా లెనిన్ కు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయనను బరిలో నిలిపితే విజయం పక్కా అన్న సంకేతాలు ఇస్తున్నారు.**

### బరిలో నిలిచేది ఖాయం..

వరంగల్ లోక్ సభ ఎంపీ స్థానంలో పోటీ చేసేందుకు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఉవ్విళ్లూరితోంది. కాంగ్రెస్ తో అలయెన్స్ కుదుర్చుకుని వరంగల్ ఎంపీ బరిలో పార్టీ అభ్యర్థిని పెట్టాలని చూస్తోంది. ఇప్పటికే పార్టీ, రాష్ట్ర, జాతీయ నాయకత్వం చకచకా పావులు కదుపుతోంది. పార్టీ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారుడు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ బీఆర్ లెనిన్ పేరు దాదాపుగా ఖరారైనట్లుగా తెలుస్తోంది. కుదిరితే అలయెన్స్ అభ్యర్థిగా, లేదంటే సీపీఐ అభ్యర్థిగా బరిలో నిలపాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ అగ్రనాయకత్వమే స్వయంగా ఆయన పేరును తెరపైకి తీసుకువచ్చినట్లు సమాచారం. దివంగత కార్మిక నాయకుడు, వరంగల్ ఉమ్మడి జిల్లాలో పదుల సంఖ్యలో ట్రేడ్ యూనియన్లను నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ భగవాన్ దాస్ తనయుడే లెనిన్. భగవాన్ దాస్ గతంలో పార్టీ బలోపేతానికి, పేదలు, కార్మిక వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని దృష్టిలో ఉంచుకున్న పార్టీ బీఆర్ లెనిన్ పేరును తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలతో లెనిన్ కు సత్సంబంధాలుండటం, ఆయన తండ్రి భగవాన్ దాస్ చేసిన సేవలు పేద ప్రజానీకంలో పేరు పొందడం వంటి అంశాలు పార్టీకి ఎన్నికల్లో కలిసి వచ్చే అవకాశంగా పార్టీ పెద్దలు భావిస్తున్నారు.

### గెలుపు గుర్రం లెనిన్..

తెలంగాణ ఉద్యమకారుడు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ బీఆర్ లెనిన్ ను సీపీఐ గెలుపు గుర్రంగా భావిస్తోంది. వరంగల్ ఎంపీ స్థానంలో లెనిన్ ను నిలబెడితే పక్కాగా గెలుస్తామనే ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. ఇందులో భాగంగానే లెనిన్ అభ్యర్థిత్వాన్ని కిందిస్థాయి కార్యకర్తల నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ నాయకత్వం బలరపరుస్తున్నాయి. అందరివాడిగా ముద్రపడిన లెనిన్ అయితే అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయే అవకాశం ఉంటుందని ఆలోచిస్తుంది. జర్నలిస్టుగా ప్రజల పక్షాన నిలిచి ఎందరికో న్యాయం చేసిన చరిత్ర ఉంది. అలాగే జర్నలిస్టు యూనియన్ నేతగా జర్నలిస్టులకు ఆపద సమయాల్లో అండగా నిలిచారు. ఇలాంటి అంశాలు కలిసి వస్తాయని పార్టీ భావిస్తోంది. ఈ సమయంలో జర్నలిస్టు లోకమంతా లెనిన్ అభ్యర్థిత్వాన్ని బలరపరుస్తూనే గెలుపు కోసం కృషి చేస్తామంటున్నారు. అయితే కాంగ్రెస్ తో పొత్తులో భాగంగా వరంగల్ ఎంపీ సీటు కేటాయిస్తే అన్ని వర్గాల మద్దతు కూడకట్టుకొని అభ్యర్థిని గెలిపించేందుకు సీపీఐ పావులు కదుపుతోంది. ఇప్పటికే ఇండియా కూటమిలో కూడా వరంగల్ ఎంపీ సీటుపై సీపీఐ పట్టుబట్టినట్లు తెలుస్తోంది.

### ఒకే అనొచ్చు..

ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్క ఎంపీ సీటు కీలకమే. అయితే ఇండియా కూటమి ఎక్కువ సంఖ్యలో ఎంపీ సీట్లు గెలిస్తేనే అధికారం సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో సీపీఐతో ఉన్న పొత్తులో భాగంగా వారికి కొన్ని సీట్లు కేటాయించాలి. ముఖ్యంగా సీపీఐ తెలంగాణలో రెండు, మూడు సీట్లు ఆశిస్తున్నారు. మూడు సీట్లు ఇవ్వకున్నా ఒక్క సీటైనా ఇచ్చి సీపీఐని సంతృప్తి పరిచేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ సమయంలో సీపీఐ కూడా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఒక్క సీటు ఇస్తే కచ్చితంగా వరంగల్ ఎంపీ సీటుపై పట్టుబట్టే అవకాశం కనిపిస్తోంది. ఇక్కడైతే గెలుపు సునాయాసం అని సీపీఐ రాష్ట్ర, జాతీయ నాయకత్వం నమ్ముతోంది. కాబట్టి వరంగల్ ఎంపీ సీటును సీపీఐకి పక్కా అని చెప్పొచ్చు. ఒకవేళ టికెట్ ఇవ్వకుంటే వరంగల్ ఎంపీ స్థానంపై పోటీ చేసి గెలిచి పార్లమెంట్ లో అడుగుపెట్టేందుకు సీపీఐ కూడా తన అమ్ముల పొదిలో ఉన్న అన్ని అస్త్రాలకు పదును పెడుతోంది.

### పోటీ అనివార్యం..

సీపీఐ పార్టీ జాతీయ హెూదాను పునరుద్ధరించుకోవడానికి ఈసారి లోక సభ ఎన్నికల్లో కనీస సంఖ్యలో అభ్యర్థులను నిలపాలి. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా అభ్యర్థులను బరిలో నిలిపేలానిర్ణయించుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాల్లో కనీసం ఒకటి, రెండు సీట్ల నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొని ఖమ్మం, వరంగల్, నల్గొండలో ఏదైనా ఒక స్థానం నుంచి పార్టీ అభ్యర్థిని బరిలో ఉంచాలని నాయకత్వం యోచిస్తోంది. ఖమ్మం, నల్గొండ స్థానాలు జనరల్ కావడంతో ఇక్కడ నేతల నుంచి పోటీ తీవ్రంగా ఉంది. దీంతో ఎస్సీ రిజర్వ్ డుగా ఉన్న వరంగల్ లోక్ సభ స్థానంపై సీపీఐ ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే ఇండియా కూటమిలో సీపీఐ అగ్రనేత డి.రాజా వరంగల్ లో అవకాశం కల్పించాలని కోరినట్లుగా తెలిసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే దృష్టికి కూడా సీపీఐ అగ్ర నాయకత్వం ఈ విషయాన్ని తీసుకుపోయినట్లు సమాచారం. జాతీయ పరిణామాల రీత్యా కాంగ్రెస్ పార్టీ నుంచి అనుకూలమైన నిర్ణయం ఉండవచ్చని భావిస్తున్నారు.

### బయోడేటా

పేరు : బంటు రాజ్ లెనిన్
తండ్రి పేరు : కామ్రేడ్ బీఆర్ భగవాన్ దాస్ (కార్మిక నేత)
తల్లి పేరు : కొమురెల్లమ్మ
భార్య : కవిత
పిల్లలు : కోవెల, ఆలయ
కులం : మాల (ఎస్సీ)
పుట్టిన తేదీ : 30 జనవరి 1969
జన్మస్థలం : కుమార్ పల్లి, హనుమకొండ
విద్యార్హతలు : ఎంసీజే (ఉస్మానియా యూనివర్సిటీ)
వృత్తి : జర్నలిస్టు (స్పెషల్ కరస్పాండెంట్ టీవీ 5, ఉమ్మడి వరంగల్ జిల్లా)
వృత్తి అనుభం :
1997 నుంచి 1998 వరకు జెమిని టీవీ, చెన్నై
1998 నుంచి 2000 వరకు జెమిని టీవీ, హైదరాబాద్ బ్యూరో రిపోర్టర్
2000 నుంచి 2002 సీటీ కేబుల్, వరంగల్
2002 నుంచి 2008 వరకు మా టీవీ, వరంగల్
2008 నుంచి 2009 వరకు ఏషియా నెట్, వరంగల్
2009 నుంచి నేటి వరకు టీవీ 5, ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఇంచార్జి

# అన్ని పాపాలకు కారణం కేసీఆరే



**నీళ్లు నింపితే మొత్తం కూలిపోతుంది**
**మేడిపండయిన మేడిగడ్డ**
**సాగునీటిపై మీ వైఖరి చెప్పండి**
**కాళేశ్వరం లోపాలను ప్రజల ముందుంచేందుకే మేడి గడ్డ పర్యటన**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, ములుగు :** సాగునీరు, ప్రాజెక్టుల పేరుతో జరిగిన అన్ని పాపాలకు కేసీఆరే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను రాష్ట్ర ప్రజల ముందు ఉంచేందుకే మేడిగడ్డలో పర్యటించినట్లు ఆయన వెల్లడించారు. భారీ నీటి పారుదల, ఆయకట్టు అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మేడిగడ్డ, లక్ష్మీ బ్యారేజ్ వద్ద నిర్వహించిన సమీక్షా సమావేశం, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరైయ్యారు. మంత్రుల బృందంతో మేడిగడ్డ, లక్ష్మీ బ్యారేజ్ లను వారు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పిచ్చాపాటిగా మాట్లాడారు. రెండు, మూడు పిల్లర్లు కుంగితే గగ్గోలు చేస్తున్నారంటూ మాజీ సీఎం అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ పరిస్థితిలో నీళ్లు నింపితే మొత్తం కూలిపోతుందని ఇప్పటికే ఇంజనీర్లు ప్రకటించారని, అందుకే ప్రజెక్టును పూర్తిగా ఖాలీ చేయాల్సి వచ్చిందన్నారు. కేసీఆర్ కోటి ఎకరాలకు నీరందించాం అన్నది పూర్తి అబద్ధం అన్నారు. రూ.94వేల కోట్లు కర్చు పెట్టి కేవలం నీరు అందిందించింది 98 వేల ఎకరాలకే అని గుర్తు చేశారు. రూ.2లక్షల కోట్లతో ప్రాజెక్ట్ కడితే 19.63లక్షల ఎకరాలకు మాత్రమే నీరందించే సామర్థ్యంతోనే కాళేశ్వరం బ్యారేజీ డిజైన్ చేశారన్నారు.



లక్ష కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరాన్ని కేవలం రాజకీయ లబ్ధికోసమే వినియోగించుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లోపాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.

## రోడ్డు మార్గంలో..

హైదరాబాద్ నుంచి మేడిగడ్డకు రోడ్డు మార్గంలో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, లక్ష్మీ బ్యారేజ్ లో పిల్లర్లు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి ప్రాజెక్టు ఎడమ వైపులోని కాపర్ డ్యాం వద్దకు చేరుకొని పగుళ్లు పట్టిన పిల్లర్లలోని 7వ బ్లాకు ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మేడి గడ్డ వద్ద మంత్రుల బృందం, ఎమ్మెల్యేలతో కలిసి ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో పాల్గొని ప్రాజెక్ట్ నిర్మాణానికి అంచాన వ్యయం నిర్మాణానికి జరిగిన కర్చు, విద్యుత్ బిల్లు సంవత్సరం లో జరిగిన మెంటినెన్స్ కర్చులు, ఎన్ని ఎకరాల ఆయకట్టుకు నీరు అందిస్తున్న విషయాలపై భవిష్యత్ కార్యాచరణ పై పీపీటీ ద్వారా అడిగి తెలుసుకున్నారు. విజిలెన్స్ అధికారుల ద్వారా విజిలెన్స్ ఎంక్వైరీ జరిగిన విధానాన్ని తెలుసుకున్నారు.

## మరో రూ.2లక్షల కోట్ల ఖర్చు..

ఈ ప్రాజుక్టు కరెంటు బిల్లులకే ప్రతీ ఏటా రూ.10,500 కోట్లు ఖర్చవుతుందని, దీనికి తోడు ప్రతీ ఏటా బ్యాంకు రుణాలు, ఇతరత్రా చెల్లింపులకు కలిపి మొత్తం రూ.25వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం పూర్తి కావడానికి మరో రూ.2లక్షల కోట్లు ఖర్చవుతుందన్నారు. ఇప్పటి వరకు అబద్ధపు ప్రచారాలతో కేసీఆర్ కాలం గడిపారన్నారు. 2020లోనే ఈ బ్యారేజీకి ముప్పు ఉందని అధికారులు ఎల్, టీ సంస్థకు లేఖ రాశారన్నారు. సమస్యను పరిష్కరించకుండా ముందుకు వెళ్లడం వల్లే బ్యారేజీకి ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ను ఒకే రకమైన టెక్నాలజీతో నిర్మించారన్నారు. మూడు బ్యారేజీల్లో ఎక్కడా నీళ్లు లేవన్నారు. నీళ్లు నింపితే కానీ భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు రాబోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికల ముందు ఇష్యూ అవుతుందనే ఈ బ్యారేజీల్లో నీళ్లు లేకుండా చేశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు.

## దేశంలో ఇంత పెద్ద కుంభకోణం ఇంకోటి లేదు..





దేశంలోనే ఇంత పెద్ద కుంభకోణం ఇంకోటి లేదని సాగునీటి, ఆయకట్టు అభివృద్ధి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆరోపించారు. రూ.94 వేల కోట్ల ఖర్చుతో 90 వేల ఎకరాలకు మాత్రమే నీళ్ళిచ్చారన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రాజక్ట్ కట్టారని ఆరోపించారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్ట్ ను రీ డిజైన్ పేరుతో రూ.94 వేల కోట్లు కర్చు పెట్టారన్నారు. ఇంకా రూ.30 వేల కోట్లు కర్చు చేస్తే ప్రాజెక్ట్ పూర్తి అవుతుందన్నారు. బ్యారేజ్ కట్టి నీటిని నిల్వ చేసి ఎన్నికల ముందు పబ్లిసిటీ చేసుకున్నారన్నారు. ఇది బారి కుంభకోణం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అక్టోబర్ 21న ప్రమాదం జరిగితే ఈ రోజు వరకు కూడా కేసీఆర్ ఒక్క మాట మాట్లాడలేదని దుయ్యబట్టారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు మేడి గడ్డ ప్రాజెక్ట్ ఒక ఫెయిల్యూర్ ప్రాజక్ట్ అని ముందే చెప్పారని గుర్తు చేశారు. డ్యాం సేఫ్టీ అధికారుల సూచనలతో ముందుకు పోతామన్నారు.

## విజిలెన్స్ ఎంక్వైరీ..

విజిలెన్స్ ఎంక్వైరీ తరువాత కాళేశ్వరం ప్రాజెక్ట్ కు సంబందించిన వాస్తవాలను చూపెట్టేందుకే ఈ రోజు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరంలో పర్యటించడం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర శాసన సభలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలను ఇక్కడికి ఆహ్వానించామన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట్లాడడం కాదు ప్రాజెక్ట్ లో ఇక్కడ కనబడుతున్న బీటలు చూస్తే తెలుస్తుందన్నారు. విజిలెన్స్ ఎంక్వైరీ చేయిస్తున్నామన్నారు.

## ఇలా చూడడం బాధాకరం.

మేడి గడ్డ పగుళ్లు కాదు.. తెలంగాణ ప్రజల గుండె పగుళ్లు అని సీపీఐ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు అన్నారు. ప్రాజెక్ట్ డిజైన్ చేయడమే తప్పుగా చేశారని అందుకే మూడేళ్లలో నిర్మించగా ఎనిమిదేళ్లకే కూలిపోయిందన్నారు. గత పాలకులు ప్రజా ధనాన్ని వృథా చేశారన్నారు.

## సీఎంను కలిసిన కలెక్టర్, సీపీ..

మేడిగడ్డ ప్రాజెక్ట్ పరిశీలనకు కాళేశ్వరం బయలుదేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్గమధ్యంలో ఎన్ ఎస్ ఆర్ హెూటల్ వద్ద హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్క అందచేశారు.

## కాంగ్రెస్ శ్రేణుల స్వాగతం..

కాశేశ్వరం ప్రాజెక్టు పరిశీలనకు వెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొయ్యడ శ్రీనివాస్, పంచగిరి జయమ్మ, కొలువురు నాగేశ్వరరావు, ఉంటే రామ్మూర్తి, కౌశెట్టి సునీల్, ఎండి రంజాన్ అలీ, ఒంటరి శ్రావణ్, పబ్బ శ్రీనివాస్, లక్కం శంకర్, మెరుగు శ్రీశైలం, బొచ్చు గట్టయ్య, చందుపట్ల రాఘవరెడ్డి, బొచ్చు సల్మాన్, పశువుల విజయ, దాట్ల కోమల, మడికొండ లలిత, పీర్ల చిన్ని, ఎకు బొబ్బిలి, బుచ్చు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి విగ్రహాలకు అభిషేకాలు

**పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రంగశాయిపేట, తెలంగాణ కాలనీ, ఆదర్శనగర్, సాయి నగర్ కాలనీ, రుద్రమ నగర్ కాలనీ ప్రాంతాల్లో బొడ్రాయి సందడి నెలకొంది. జెండాలు, కొబ్బరి మట్టలు, మామిడి తోరణాలు, బంతి పూలతో వాడలను అలంకరించారు. దీంతో ఆయా ఏరియాల్లో పండుగ వాతావరణం కనిపించింది. సోమవారం రాత్రి ఎనిమిది గంటల నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు బొడ్రాయి గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. ఎటు చూసినా, ఎటు వెళ్లినా, ఏ షాపుకెళ్లినా, ఏ వీధిలో కెళ్ళినా స్నేహితులు, బంధువులు అందరూ కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. విదేశాల్లో స్థిరపడిన వారు సైతం బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా తమ ఇంతికి చేరుకొని ఉత్సవాల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి రాగి బిందెలో నీళ్లను తీసుకొచ్చి బొడ్రాయి గ్రామ దేవత, భూలక్ష్మి, మహాలక్ష్మిలకు సమర్పించారు. ఈ సందర్భంగా జై భూలక్ష్మి.. జై మహాలక్ష్మి అంటూ ఆడపడుచులు వీధుల నుంచి నినాదాలు చేస్తూ వెళ్లి జలాభిషేకం నిర్వహించారు. నగర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వైఎఫ్ ప్రతినిధులు, బొడ్రాయి కన్వినర్లు కొల్లూరి యోగానంద్, గుండు పూర్ణచందర్, కెడల జనార్ధన్ వేలాదిమంది ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు. బొడ్రాయి ఉత్సవాల్లో ఏసీపీ బోనాల కిషన్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో రంగశాయిపేట యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవాలకు మంగళవారం వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ వైఎఫ్ సభ్యులు, ఉత్సవ నిర్వహణ కమిటీ బాధ్యులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య, ఎస్ ఐ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com